# 15- సామూహిక నమాజులో మొదటి పంక్తి ఘనత

عن أبي هريرة ﵁ أن رسول الله ﷺ قال: **لَوْ يَعْلَمُ النَّاسُ مَا فِي النِّدَاءِ وَالصَّفِّ الْأَوَّلِ ثُمَّ لَمْ يَجِدُوا إِلَّا أَنْ يَسْتَهِمُوا عَلَيْهِ لَاسْتَهَمُوا وَلَوْ يَعْلَمُونَ مَا فِي التَّهْجِيرِ لَاسْتَبَقُوا إِلَيْهِ وَلَوْ يَعْلَمُونَ مَا فِي الْعَتَمَةِ وَالصُّبْحِ لَأَتَوْهُمَا وَلَوْ حَبْوًا** [متفق عليه]

ప్రవక్త ﷺ బోధించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"అజాన్ పలకడం మరియు మొదటి పంక్తిలో చేరడం ఎంత పుణ్యకార్యమో ప్రజలకు గనక తెలిస్తే, ఆ అవకాశాలు చీటి (ఖుర్అ) పద్ధతి ద్వారా మాత్రమే లభిస్తాయని తెలిస్తే, వారు తప్పకుండా పరస్పరం చీటి వేసుకొందురు. అలాగే వేళ కాగానే తొలి సమయంలో నమాజు చేయడంలో ఎంత పుణ్యం ఉందో తెలిస్తే, అందులో కూడా ప్రజలు ఒకర్నొకరు మించిపోవడానికి పోటిపడుదురు. అదే విధంగా ఇషా, ఫజ్ర్ (సామూహిక) నమాజులు చేయడంలో ఎంత పుణ్యం ఉందో తెలిస్తే, వాటి కోసం కాళ్ళీడ్చుకుంటూ నడవవలసి వచ్చినా సరే వారు పరస్పరం పోటీపడి వచ్చెదరు".** (బుఖారి, ముస్లిం).

عن ابي سعيد الخدري ﵁ أن رسول الله ﷺ رأى في أصحابه تأخرا فقال لهم: **تَقَدَّمُوا**

**فَأْتَمُّوا بِي وَلْيَأْتَمَّ بِكُمْ مَنْ بَعْدَكُمْ لَا يَزَالُ قَوْمٌ يَتَأَخَّرُونَ حَتَّى يُؤَخِّرَهُمُ اللَّهُ**

అబూ సఈద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు కథనం: ప్రవక్త ﷺ అనుచరుల (నమాజు పంక్తు- లలో) వెనక ఉండటం చూసి ఇలా నచ్చజెప్పారుః **"మీరు ముందుకు రండి. నన్ను అనుసరించడి. మీ వెనుకనున్నవారు మిమ్మల్ని అను- సరించాలి. కొందరు మనుషులు (ఎల్లప్పుడూ పుణ్యకార్యముల నుండి) వెనుకబడి యుంటారు. చివరికి అల్లాహ్ వారిని వెనుకనే బడేస్తాడు**. (ముస్లిం).

عن ابي هريرة ﵁ قال: قال رسول الله ﷺ: **خَيْرُ صُفُوفِ الرِّجَالِ أَوَّلُهَا وَشَرُّهَا آخِرُهَا وَخَيْرُ صُفُوفِ النِّسَاءِ آخِرُهَا وَشَرُّهَا أَوَّلُهَا**. [مسلم]

**"పురుషుల పంక్తులలో మొదటి పంక్తి చాలా శ్రేష్ఠమైనది. అందు అంతిమ పంక్తి శ్రేష్ఠమైనది కాదు. స్త్రీల పంక్తుల్లో ఆఖరు పంక్తి చాలా శ్రేష్ఠమైనది. అందు మొదటిది శ్రేష్ఠమైనది కాదు"**. (ముస్లిం).

## విశేషాలుః

1- నమాజ్ (సామూహికంగా మస్జిద్ లో చేయుటకు, మొదటి పంక్తిలో (స్థలం పొందుటకు) అందరికంటే ముందు వెళ్ళుట ఘనతగల విషయం.

2- పురుషుల పంక్తులలో మొదటిది చాలా శ్రేష్ఠమైనది. అంతిమ పంక్తి శ్రేష్ఠమైనది కాదు.

3- మొదటి పంక్తులలో వెనుకబడి మొండితనమునకు దిగకూడదని హెచ్చరించబడింది.